శ్రీయుత గౌరవనీయులైన
కార్యదర్శి గారి ద్వారా
గౌరవ కమిషన్ TGERC గారికి...

TGERC HYDERABAD INWARD
28 FEB 2025
No. Sign

తేది: 25/02/2025

ఆర్యా!

విషయం : 2025-2026 ఆర్థిక సంవత్సరాని కొరకు Discom లు Cess లు ప్రతిపాదించిన ఆర్థిక అవసరాలు మరియు ధరల ప్రతిపాదనలు మరియు వారు తెలియపరిచిన సేవల విషయంలో సలహాలు - సూచనలు - అభ్యంతరాలు తెలియజేయుటకై ...

నేను ......Sridhar...... చిరునామా & సెల్ నెం. ......8143594349......
......Khamam......

గౌరవ ERC వారి సానుకూల దృక్పథం వల్ల రైతులతో పాటు ఇతర వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు అందించడంలో కృతకృత్యులవుతున్నందున TGERC వారికి మరియు వారి సిబ్బందికి ధన్యవాదములు.

రాష్ట్రంలో ఉన్న రెండు Discom లకు నూతనంగా వచ్చిన I.A.S. అధికారులు సానుకూల దృక్పథంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నందుకు వారికి సహకరిస్తున్న అధికార గణానికి, సిబ్బందికి కృతజ్ఞతాభినందనలు.

1. విద్యుత్ స్తంభాల DTR ల రవాణాలో అనుభవంలేని రైతులచే గావిస్తున్న అధికారులు, కాంట్రాక్టర్‌లపై క్రిమినల్ కేసులు నమోదుచేసి వారిని శిక్షింపజేసి అసువులు బాసిన రైతు కుటుంబాలకు తగిన పరిహారం ఇప్పించాల్సిందిగా కోరుచున్నాము.

2. Poles వేయక, కండక్టర్ లాగకుండానే, DTR బిగించకుండానే DD లు చెల్లించి అప్లయి చేసుకున్న రైతాంగానికి సంబంధించిన కనెక్షన్‌లు రిలీజ్ చేసి మెటీరియల్ మొత్తాన్ని ప్రక్కదారి పట్టించి అక్రమాలు చేస్తున్న అధికారులు కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలి.

3. Discom ల Corporate Office ల కంట్రోల్ ఉండి పనిచేసిన 1800 425 3600, 1800 425 0028 నెంబర్‌ల ద్వారా రైతు వినియోగదారుల విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించాలి.

4. **Agl సరఫరా కొరకు రైతాంగం అప్లయి చేసుకునేటప్పుడు Irrigation Source Bore Well or Open Well ఏ Source అనేది అప్లికేషన్‌లో వ్రాయమంటారు. ఈ రెండు Source లేకుండా స్థానిక నీటి వనరులు, కాలువలు,** వాగులు, ఇలా రకరకాలుగా ఉంటాయి. కావున Water Source ను particularxe metion చేయక ఉంది అని తెలియబరిస్తే సరిపోతుంది. అప్లికేషన్ ప్రొఫార్మాను మార్చవలసిందిగా కోరుచున్నాము.

5. C.G.R.F. సమావేశాల సమాచారం Independent Member కు కూడా ఒక రోజు కన్న తక్కువ సమయం ఉండగా (గంటల) తెలియజేస్తున్నారు. వినియోగదారులకు తెలియకుండా జాగ్రత్తపడి మమః అనిపిస్తున్నారు. ప్రతి నెలా ఎన్ని సమావేశాలు పెట్టవచ్చు, ఎన్ని పెడుతున్నారు? మిగతా సమయం ఏమి చేస్తున్నారో కూడా E.R.C. వారు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి.

6. Regulation 4 of 2013 - DTR వరకు Discom ల బాధ్యత అని ఉంది. కానీ ప్రతి Agl Estimation DTR HT Line Include చేసి ORC చెల్లించమంటున్నారు. DTR, HT Line Estimation లో చేర్చడం వల్ల పెరిగిన ధరల కారణంగా Estimate రూ. లు లక్షల్లో అయి O.R.C. చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రతి కనెక్షన్‌కు ఎక్కువకు ఎక్కువ 3 Poles దానికి సంబంధించిన మెటీరియల్ ఇచ్చి కనెక్షన్ రిలీజ్ చేస్తూ, వినియోగదారునికి వాడిన మొత్తం సామాను వివరాలతో లెటర్ ఇవ్వాలి. Estimate లో సామానుకు వాస్తవ వినియోగ సామానుకు వ్యత్యాసం తెలియడమే కాకుండా పారదర్శకంగా కూడా ఉంటుంది.

7. అన్ని ధరలు పెరుగుతున్నందున విద్యుత్ టారీఫ్ కూడా సహేతుకంగా లెక్కలు కట్టి సరిచేయాలి. ఇంధన ధరలు సమీక్ష చేసి ఎప్పటికప్పుడు ఇంధన సర్దుబాటు చేయాలి.

పేజీ తరువాయి 2....

8. కేంద్ర, రాష్ట్ర (రక్షణ) ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాలను ఆధారంగా చేసుకొని Discom ల ఉద్యోగస్తుల వేతనాలను సరిచేయాలి. ఎక్కువ వేతనాలు ఉంటే తగ్గించాలి. ఆర్టిజన్ ఉద్యోగులకు, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నవారికి వేతనాలు పెంచాలి.

   P.R.C. అమలును కేంద్ర, రాష్ట్ర లేదా (రక్షణదళాల) మాదిరిగా అమలు చేయాలి. నష్టపోతున్న Discom ల నుండి అధిక వేతనాలు ఇవ్వడం Discom లకు ఆత్మహత్య సదృశ్యం అవుతుంది. Discom లు ఈ కారణంగా ప్రైవేటీకరణకు కూడా అవకాశం ఉంది. వినియోగదారుల నుండి ముక్కుపిండి వసూలు చేసిన సొమ్మును కొంత మందికి అత్యధికంగా చెల్లించి వినియోగదారుల ఉసురు పోసుకోరాదని కోరుచున్నాము.

9. Discom లు వేస్తున్న LT, HT Line లను దారుల వెంట మరియు హద్దుల వెంట వేయాలి. పొలం నడి మధ్య నుండి వేయరాదు. ఉన్నవి సరిచేయాలి.

10. Transco వారు వేస్తున్న అన్ని Line లు Procedure follow కాకుండా వేస్తున్నారు. రైతుల భూములకు సరియైన నష్టపరిహారం ఇవ్వడం లేదు. దాని పైన, వేసిన Line ల పైన E.R.C. వారు Enquiry చేసి భూ యజమనుల హక్కులను హరించి కాంట్రాక్టర్లకు లాభం చేస్తున్న అధికారులను శిక్షించాలి. భూయజమానులకు సరియైన నష్టపరిహారం ఇప్పించాలి.

11. Airport లను Railway మరియు Bus stand Category నుండి తొలగించి ప్రత్యేక Commerical Category చేయాలి. End Consumption ఆధారంగా Tariff నిర్ణయించాలి. Railway మరియు RTC ప్రభుత్వ రంగంలో ఉండి ప్రజాసేవ చేస్తున్నారు. Airport (GMR) Parking Fee, Tea, Snacks సామాన్యుడు భరించలేని స్థితిలో ధరలు ఉన్నాయి. కావున వారి ధరల వలే విద్యుత్ Tariff కూడా ఉండలి. విలాసవంతమైన హోటల్లు, జ్యువెల్లరీ షాప్స్, మద్యం షాప్స్‌లు వ్యాపారాలు చేస్తున్నందుకు దానికి తగినట్లుగా Tariff ఉండాలి. ప్రభుత్వ రంగం కాకుండా ప్రైవేంట్ రంగంలో ఉండి ప్రయాణీకులకు సేవ చేస్తున్న రవాణా సంస్థలు కూడా ప్రస్తుతం ఉన్న రవాణా Tariff ను వర్తింపజేస్తారా వివరణ ఇవ్వాలి.

12. Agl సరఫరాకు Unit Cost ఎంత ఖర్చు అవుతుందో తెలియజేయాలి. రైతాంగంపై ప్రేమతో యూనిట్‌కు ఎంత ఛార్జ్ చేస్తున్నారు కూడా తెలియజేయాలి. Agl వినియోగ బిల్లు ప్రభుత్వం ఎంత చెల్లించింది ఎంత బాకీ ఉన్నదో కూడా తెలియజేయగలరు.

13. H.T. Lift Irrigation సంవత్సర వినియోగం ఎంత? బిల్ ఎంత చెల్లించారు?

14. విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్‌లకు సరఫరా చేసే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్నప్పటి ధర కన్నా రాత్రి వేళల్లో డిమాండ్ లేనప్పటి ధర తగ్గించి ఇస్తే రవాణా వాహనాలపై ఆధారపడి బడుగు బలహీన కార్మికులకు లాభం జరుగుతుంది. రాత్రి వేళల్లో Tariff తక్కువగా ఉన్న సమయంలో ఛార్జింగ్ చేసుకునే వారు లాభం పొందడమే కాకుండా విద్యుత్ డిమాండ్ Non-Peak Hours పెంచుతారు.

15. రైతు వారీగా పోషించుకునే పశుసంపదకు (వ్యవసాయ అనుబంధ సేంద్రీయ ఎరువుల కొరకు) వ్యవసాయ ఉచిత విద్యుత్ కనెక్షన్ ఉన్న చోట పశుపోషణకు కూడా ఉచితంగా విద్యుత్‌ను వాడుకునే అవకాశం ఇవ్వాలి.

16. అతి తక్కువ వేతనాలతో సేవ చేస్తున్న ఆర్.టి.సి. వారిని, నిజాయితీగా పని చేస్తున్న Texmo వారిని ఇతరులను ఆదర్శంగా తీసుకొని వారినుండి స్ఫూర్తి పొంది డిస్కమ్‌ల వారు కూడా పనిచేయాలని కోరుతున్నాను.

**SIGNATURE**

**BOOK POST**

**To**

**The Secretary, Vidyuth Niyantran Bhavan,**
**GTS Colony, Kalyan Nagar,**
**Hyderabad - 500045.**

**Copy to :**

**TG SPDCL / TG NPDCL**